వేదములు

# అధర్వ వేద శాంతి ప్రార్ధన



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఓజసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

అథర్వ వేదీయ

# శాంతి ప్రార్థన

(శాంతి సూక్తము - అథర్వ. 19-1-9)

కర్త :

**పరమేశ్వరుడు**

భావార్థము :

**డా॥ కోడూరి సుబ్బారావు**

(ముముక్షు ముని)

**(గాయత్రీ ఆశ్రమ ప్రచురణ)**

# ప్రకాశకీయం

వేదము భగవంతుని జ్ఞానం. చతుర్వేదాలలో చివరిదైన అథర్వ వేదంలోని ఈ శాంతి ప్రార్థన కూడా భగవంతుడు మానవులకు ఉపదేశించినదే. కరుణామయుడు, న్యాయకారి, సచ్చిదానంద స్వరూప పరమేశ్వరుడు తన సృష్టిలో నివసించే ప్రాణులన్నీ శాంతి జీవనం గడపాలనే కోరుతాడు. ఐనా జీవులు చేసే పుణ్య - పాప కర్మలవలన సుఖ-దుఃఖాలననుభవింపక తప్పదు. సర్వశక్తిమంతుడైన భగవంతుడు కూడా నియమపాలన చేస్తాడు. అందుకే ఋషులు -

**కర్మవైచిత్ర్యాత్ సృష్టివైచిత్ర్యమ్।**

జీవులు చేసే పుణ్య-పాపకర్మల తగిన సుఖ దుఃఖాల ననుభవించేందుకు వీలుగా భగవంతుడు ఈ సృష్టి రచనను చేస్తుంటా డన్నారు. ఇది పరమ సత్యం. కనుక మనమంతా ఈ శాంతి ప్రార్థన ద్వారా మనసా - వాచా కర్మణా సంకల్పించి, తదనుకూల క్రియా చరణతో ప్రపంచంలో శాంతిని నెలకొల్పుకోవాలి.

మీ

**సంధ్యావందనం శ్రీనివాసరావు**

# తొలి పలుకులు

## విశ్వశాంతికి మనవంతు ప్రయత్నము

నేడు పండిత పామరులెల్లరు ఆత్మశాంతిని, విశ్వశాంతిని కాంక్షించువారే. మరి అందుకొఱకు ప్రయత్నించు వారెందరు? 'శాంతి' అను పదమున కర్థమేమి ? ఎన్ని రకముల శాంతిని మనము కాంక్షించవలెను? అందుకు శ్రేష్ఠతమ ఉపాయమేమి ? ఇవి ఆలోచింప వలసిన విషయములు.

'శము-ఉపశమే' అను ధాతువుతో శాంతి పదమేర్పడును. శాంతి యనగా దుఃఖోపశమనము. మనకు కలుగు దుఃఖములను మూడు వర్గములుగా విభజింపవచ్చును. అవి -

1. ఆధ్యాత్మిక దుఃఖములు : మన శరీరము ద్వారా కలుగు రోగాదులు, మనస్సు ద్వారా కలుగు ఈర్ష్యా రాగ ద్వేష అవమానాదులు.

2. ఆధిభౌతిక దుఃఖములు : ఇతర ప్రాణుల ద్వారా కలుగు కష్టములు. దొంగలు, దోపిడిగాండ్రు, హంతకులు, శత్రువులు మొ॥లగు మానవుల ద్వారాను, సర్ప వ్యాఘ్ర విషకీటకాది ప్రాణుల ద్వారాను సంభవించు ఆపదలు.

3. ఆధి దైవిక దుఃఖములు : దైవ విధిచే కలుగు అతి వృష్టి, అనావృష్టి, భూకంప, అగ్ని ప్రమాదాదులు.

ఈ మూడింటి నుండి ఉపశమనము బొందుటకు ప్రతి మానవుడు తన శక్తి కొలది ప్రయత్నించవలెను. అందుకు తగిన జ్ఞానమును వృద్ధి పరచుకొనవలెను. తదుపరియే పరమేశ్వరుని ప్రార్థించవలెను. పూర్ణపురుషార్థముతో కూడిన ప్రార్థనయే ఈశ్వరానుగ్రహమునకు పాత్రము.

వేదము పరమేశ్వర వాణి. అందలి ఉపదేశములే శాంతికి శ్రేష్ఠతమ మార్గములు. శాంతిని బొందుటకు అనేక ఉపాయములు వేదములందు విస్తృతముగా గలవు. అందు కొన్నింటిని ఈ అథర్వవేదీయ శాంతి సూక్తము వివరించును. వాటిని అర్థభావనతో పఠించుచు మన శక్తి కొలది అగ్ని హోత్రములో ఆహుతుల నిచ్చి భౌతిక పదార్థములలో శాంతిని నెలకొల్ప యత్నింతము రండు. ఏలయన అగ్నిహోత్రములో వేసిన ఔషధీఘృతములు భూలోకమున అగ్ని రూపముననను, భువర్లోకమున - అంతరిక్షమున వాయురూపముననను, పరిణమించి సమస్త జడ చేతన భూతములలో శాంతిని తెచ్చును. చివరకు సూక్ష్మాంశము ద్యులోకమున సూర్యుని చేరి దైవిక ఉపద్రవములు రాకుండా నిరోధించును.

- కోడూరి సుబ్బారావు

(ముముక్షువు)

ఓ౩మ్

# శాంతి సూక్తము

(అథర్వ వేదము (కాం. 19 అను. 1 సూ. 9)

ఓం శాన్తా ద్యౌః శాన్తా పృథివీ
శాన్త మిదముర్వ z న్తరిక్షమ్ ।
శాన్తా ఉదన్వతీరాపః
శాన్తా నః సన్త్వో షధీః ॥ (1)

భావార్థము : ఓ శాంతిదాయక పరమపిత పరమేశ్వర ! నీ కృపవలన ద్యు పృథివీ అంతరిక్షములు మాకు శాంతిదాయకము లగును గాక! ఉత్తమ జలముతో ప్రవహించు నదీ నదములు, అన్న సోమలతాది ఓషధులు మాకు శాంతిని యిచ్చును గాక !

ఓం శాన్తాని పూర్వ రూపాణి
శాన్తం నో z స్తు కృతాకృతమ్ ।
శాన్తం భూతం చ భవ్యం చ
సర్వమేవ శమస్తు నః ॥ (2)

భా. అ. : ఓ అంతర్యామియైన ఈశ్వర ! ఓ న్యాయకారి ! మే మొనర్చు కర్మలకు పూర్వరూపమైన మా చిత్త సంస్కారములు, కార్యరూపమును ధరించిన కర్మలు ధరించనున్న ఆలోచనలు మాకు శాంతి నిచ్చు నవియే అగును గాక !

ఓం ఇయం యా పరమేష్ఠినీ
వాగ్దేవీ బ్రహ్మ సంశితా ।
యయైవ ససృజే ఘోరం
తయైవ శాన్తిరస్తు నః ॥ (3)

భా.అ. : ఓ ఈశ్వర ! వేద జ్ఞానముతో పదును పెట్టబడిన దివ్యమైన మా వాణి, మమ్ము నీ ఆనంద ధామమునకు చేర్చును. ఆ వాణియే దూషితమైన ఘోర అనర్థములకు కారణమగును. గాన ఓ దేవా ! నీ కృప వలన ఆ మా వాణి మాకు ఎప్పుడును శాంతి నిచ్చునదియే యగును గాక !

ఓం ఇదం యత్ పరమేష్ఠినం
మనో వాం బ్రహ్మ సంశితమ్ ।
యేనైవ ససృజే ఘోరం
తేనైవ శాన్తి రస్తు నః ॥ (4)

భా.అ. హే అంతర్యామిన్ ఈశ్వర ! బ్రహ్మ (వేద) జ్ఞానముతో పుష్టిని బొందిన మా స్త్రీ పురుషు లిరువురి మనస్సు మమ్ము నిన్ను చేర్చుచున్నది. ఆ మనసే అజ్ఞానముతో కూడి ఘోర పాపములకు కారణమై నీనుండిదూరము చేయుచున్నది. గాన హేప్రభూ! అట్టి మా మనస్సు మాకు శాంతి దాయకమే అగును గాక !

ఓం ఇమాని యాని పఞ్చేన్ద్రియాణి
మనః షష్ఠాని మే హృది బ్రహ్మణా సంశితాని ।
యైరేవ ససృజే ఘోరం
తైరేవ శాన్తిరస్తు నః ॥ (5)

భా.అ. : హే సర్వసాక్షి । పరమేశ్వర । వేద విజ్ఞానముతో సంశితమైన (తేజస్వంతమైన) మా పంచేంద్రియములు, అరవదైన మనస్సు మా హృదయమున నెలకొన్న మాకు శుభములే కలుగును. అవియే రాగ ద్వేషములతో దూషితములైన భయంకర పాపములకు కారణమగును హే ఈశ్వర ! నీ కృప వలన ఆ యింద్రియ మనస్సులు మాకు శాంతి నిచ్చునవియే అగును గాక.

ఓం శంనో మిత్రః శం వరుణః
శం విష్ణు : శం ప్రజాపతిః ।
శం న ఇన్ద్రో బృహస్పతి :
శం నో భవత్వర్యమా ॥ (6)

భా.అ. హే రక్షకా ! మా మిత్రులు శ్రేష్ఠ పురుషులు విజ్ఞాన వేత్తలు, ప్రజాపతులైన మా రాజులు మాకు శాంతిని చేకూర్చువారే అగుదురు గాక! మా దేశ భాగ్యవంతులు, మేధావులు, న్యాయవేత్తలు మాకు శుభముల గూర్చ శ్రమింతురు గాక !

ఓం శం నో మిత్రః శం వరుణ :
శం వివస్వాఇ్ఛ మన్తక : ।
ఉత్పాతాః పార్థివా న్తరిక్షా :
శంనో దివిచరా గ్రహా : ॥ (7)

భా. అ.: హే ఈశ ! నీ శాసనము వలన మిత్ర రక్షకుల వంటి ప్రాణాపాన వాయువులు, వివిధ ప్రకారముల భాసించు వివ్వసంతుడైన సూర్యుడు మరియు మృత్యువుకూడా మాకు శాంతి దాయకములే అగును గాక !

ఓం  శం నో భూమి ర్వేప్యమానా
శముల్కా నిర్హతం చ యత్ ।
శం గావో లోహిత క్షీరా :
శం భూమిరవ తీర్యతీః ॥  (8)

భా.అ.: హే రక్షక ! సృష్టి గమనములో జరుగుచుండు భూకంపములు, ఉల్కాపాతములు, దోషయుక్త గోక్షీరాదులు, భూమి కృంగుదలలు నీ కృపవలన మాకు శాంతిదాయకములే అగును గాక ! అట్టి ఉపద్రవములనుండి రక్షించుకొను జ్ఞానమును మాకు నీవు ప్రసాదించి మమ్ము జాగరూకుల జేయుదువు గాక !

ఓం  నక్షత్ర ముల్కాభిహతం శమస్తు నః
శం నోభిచారా : శము సన్తు కృత్యా : ।
శం నో నిఖాతా వల్గా :
శముల్కా దేశోపసర్గాః శము నో భవన్తు ॥  (9)

భా.అ.: హే దయాసాగరా ! ఉల్కలుగా నష్టమగుచున్న నక్షత్రములు, అట్లే ఇతరుల విరుద్ధాచరణములు, హింసాది ప్రవృత్తులు మాకు శాంతి నిచ్చునవియే అగును గాక! మేము నిర్మించు సారంగాదులు, భూమిపై పడుచుండు ఉల్కలు, దేశములోని కరువు కాటకాది ఉపద్రవములు మాకు శాంతిని యిచ్చునవియే అగును గాక ! హే ప్రభో ! వాటిని తరించు జ్ఞానమును మా కిచ్చి కాపాడుము తండ్రీ!

ఓం శం నో గ్రహాశ్చాన్ద్రమసా :
శమాదిత్యశ్చ రాహుణా ।
శం నో మృత్యు ర్ధూమకేతు :
శం రుద్రా స్తిగ్మతేజస: ॥ (10)

భా.అ. : ఓ ఈశ్వరా ! నీ కృపవలన, చంద్రులతో (ఉపగ్రహములతో) కూడియుండు గ్రహములు, ఆదిత్యుని ప్రకాశమున కద్భుపడు రాహువులు (నీడలు) మాకు శాంతిదాయకము లగును గాక! నీ దయవలన మృత్యురూప తోకచుక్కాదులు, తీక్షణ ప్రకాశముగల బృహస్పత్యాది గ్రహములు మాకు శాంతి దాయకములే అగును గాక!

ఓం శం రుద్రా: శం వసవ:
శమాదిత్యా: శమగ్నయ: ।
శం నో మహర్షయో దేవా :
శం దేవా: శం బృహస్పతి: ॥ (11)

భా.అ. : ఓ వేద విద్యాదాతా ! ఈశ్వర ! నీ కృపవలన వసు రుద్ర ఆదిత్య బ్రహ్మచారులు, నాయకులు మాకు శాంతిని చేకూర్చువారు అగుదురుగాక ! మహర్షులైన విద్వాంసులు, విజ్ఞానవేత్తలు, మేధావులు అందరు మాకు శాంతిని ప్రాప్తింప చేయువారే అగుదురు గాక !

ఓం బ్రహ్మ ప్రజాపతిర్ధాతా లోకా వేదా :
సప్త ఋషయో z గ్నయ : ।
తైర్మే కృతం స్వస్త్యయనమిన్ద్రో మే శర్మ యచ్ఛతు
బ్రహ్మా మే శర్మ యచ్ఛతు ॥

విశ్వే మే దేవా : శర్మ యచ్ఛన్తు,
సర్వే మే దేవా: శర్మ యచ్ఛన్తు ॥ (12)

భా.అ : ఓ శాంతిదాతా ! మా దేశమున పూర్ణ విద్వాంసులైన బ్రహ్మలు, ప్రజాపాలకులు, న్యాయాధీశులు, సమస్త లోకములు (రాష్ట్రములు), ఋగాది వేదములు, జ్ఞానేంద్రియ మనోబుద్ధులు, నాయక గణము, పరమేశ్వర రచిత సర్వ పదార్థములు, వేదములు మాకు శాంతిని ప్రసాదించునవి అగును గాక ! విశ్వ కళ్యాణమును గోరు విద్వాంసులు, విజ్ఞానవేత్తలు అందరు మాకు శాంతిని తెచ్చువారే అగుదురు గాక !

ఓం యాని కాని చిద్వాన్తాని
లోకే సప్త ఋషయో విదుః ।
సర్వాణి శం భవన్తు మే
శం మే అస్త్వభయం మే అస్తు ॥ (13)

భా. అ. : ఓ అభయదాత ! సప్తఋషులుగా వర్ణింపబడు మా త్వక్ చక్షు శ్రోత్ర జిహ్వా ఘ్రాణ మనో బుద్ధులు ఏఏ కర్మలను ఎరుగుచున్నవో అవి యన్నియు మాకు శాంతి నిచ్చునవియే అగును గాక!

అవి మాకు ఆరోగ్య ధైర్యాదులనిచ్చి శాంతిని, నిర్భయతను ఇచ్చును గాక !

ఓం పృథివీ శాన్తి రన్తరిక్షం శాన్తిర్ ద్యౌ : శాన్తి రాప :
శాన్తి రోషధయః శాన్తి ర్వనస్పతయ :
శాన్తి ర్విశ్వే మే దేవాః శాన్తి : ,

సర్వే మే దేవా : శాన్తిః, శాన్తిః శాన్తిః శాన్తిభి : ।
తాభిః శాన్తిభిః, సర్వ శాన్తిభిః, శమయామో z హం
యదిహ ఘోరం, యదిహ క్రూరం, యదిహ పాపం
తచ్ఛాన్తం, తచ్ఛివం, సర్వమేవ శమస్తు నః ॥ (14)

భా.అ.: ఓ శాంతిదాత ! సర్వేశ్వరా ! నీ కృప వలన పృథివీ అంతరిక్ష ద్యులోకములు మాకు శాంతి దాయకము లగును గాక ! జల ఓషధీ వనస్పతులు మాకు శాంతి నిచ్చునవి యగును గాక! అవి యివి యన నేల సమస్త జడ చేతన దేవతా గణములు మాకు శాంతి దాయకములే యగును గాక ! శాంతి కొరకు చేయు మా సర్వ ప్రయత్నములు మాకు శాంతిని, ధైర్య సాహసములను యిచ్చునవి యగును గాక ! ఆ శాంతి ప్రయత్నములతో మేము సర్వవిధ శాంతులను బొందుదుముగాక! సర్వదా, సర్వథా, సర్వత్ర శాంతినే బొందుదుము గాక ! అంతర్యామియైన హే రక్షకా ! మాలో ఏ అజ్ఞాన ఘోర భయంకర క్రూర పాపము లున్నవో అవి యన్నియు నీ కృప వలన శమించి మాకు శుభములే కలుగును గాక ! సర్వము మాకు శాంతి దాయకమే అగును గాక !

ఓం శాంతి శ్శాన్తి శ్శాన్తి : ।

హే సర్వ రక్షక సర్వేశ్వర ! నీ కృపవలన మా ఆధ్యాత్మిక, అధిభౌతిక, అధిదైవిక కష్టములన్నియు శమించును గాక !

శమ్ ఇతి ఓ3మ్

# శాంతి హోమ విధి

మాచే ప్రచురింపబడిన (లేదా మరెవరిదైనా) వైదిక సంధ్యాగ్నిహోత్ర విధిలోని అగ్నిహోత్ర విధిని పూర్తి గావించి ఈ శాంతి సూక్త మంత్రములతో ఆహుతు లివ్వవలెను. ఆహుతులిచ్చునపుడు మంత్రముల చివర 'స్వాహా' కారము పలుకుచు ఘృతమును, హోమ ద్రవ్యమును ఆహుతి యివ్వవలెను. తదుపరి **'ఇదం శాన్తయే - ఇదం న మమ'** అను మాటలు పలుకవలెను. ఈ మంత్రములను గాయత్రీ సంపుటితము చేసి అనగా ఒక శాంతి మంత్రమును, తదుపరి గాయత్రీ మంత్రమును పఠించుచు ఆహుతులివ్వవచ్చును. గాయత్రీ మంత్రము ఈ పుస్తకము చివరి పుటలో గలదు. చివరగా 'సర్వం వై పూర్ణగ్ం స్వాహా' అను మూడు పూర్ణాహుతుల నిచ్చి ఈ శాంతి హోమవిధిని పూర్తిగావించవలెను. కుల మత ప్రాంత సాంప్రదాయ భేదములేక స్త్రీ పురుషులెల్లరు ఈ హోమము చేయవచ్చును.

సర్వేభవంతు సుఖినః

# దేవ యజ్ఞము



శ్రీ కృష్ణ ఉవాచ.

శ్లో: దేవాన్ భావయతానేన
తే దేవా భావయంతు వః।
పరస్పరం భావయంతః
శ్రేయః పరమవాప్స్యథ॥ (భగవద్గీత 3-11)

భా.అ : ఈ అగ్ని హోత్రమువలన పృథివ్యాది దేవతలు (ప్రాకృతిక శక్తులు) సంస్కరింపబడును. అట్టి సంస్కరింపబడిన దేవతలు మిమ్ము ఆయురారోగ్య బల వీర్యవంతుల చేయును. ఇట్లు పరస్పర సంస్కరణ క్రియలద్వారా మీరు ఉత్తమ శ్రేయస్సును బొందగలరు.